# ఇన్లాండ్ లెటర్ కథలు



## టిట్ ఫర్ టాట్

సాయంత్రం 5 గంటలు అయింది.

అరగంట క్రితమే కాలేజ్ నుంచి వచ్చిన రమ్య హడావుడిగా రెండు తెల్ల కాగితాలు తీస్కొని, బి.ఎస్.ఎ ఎస్.ఎల్. ఆర్ సైకిల్ మీద టైప్ ఇన్‌స్టిట్యూట్‌కి బయలుదేరింది.

ఇంతలో వీధి చివర మలుపు తిరుగుతుండగా హఠాత్తుగా మరో హీరో సైకిల్ రమ్య సైకిల్‌కి డాష్ ఇచ్చింది.

'యూ స్టుపిడ్ కళ్ళు కన్పించడం లేదా?' అని పళ్ళు పటపటా కొరుకుతూ, రుసరుసలాడుతూ తన దారిని తాను వెళ్ళిపోయింది రమ్య.

'జగదేకవీరుడు – అతిలోక సుందరి' సినిమాలో శ్రీదేవిని చూస్తున్నట్లుగా నిశ్చేష్టుడైన చలపతి, అరక్షణంలో తేరుకుని రమ్య వెళ్ళిన వైపువే రివ్వున దూసుకెళ్ళాడు. ఇంతలో టైప్ ఇన్‌స్టిట్యూట్ ముందు సైకిల్ స్టాండేసి లోనికి వెళుతున్న రమ్య కనిపించింది.

అంతే... లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అన్నట్టు ఆ రోజునే టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో జాయిన్ అయిపోయాడు చలపతి. రమ్య తీసుకున్న టైంలోనే, రమ్య ప్రక్క మిషనే తీసుకున్నాడు చలపతి.

ప్రతి రోజు పళ్ళు ఇకిలించటం, కళ్ళు మిటకరించడం చలపతి డ్యూటీ అయిపోయింది. ఒక రోజు ధైర్యం చేసి రమ్యను అడిగాడు.

'ఎక్స్‌క్యూజ్‌మి... మీ మిషన్‌లో ఎల్.ఒ.వి.ఇ ఎక్కడుందో కాస్త చూపిస్తారా?!'

'సారీ నేనింకా అంతవరకూ రాలేదు. కావాలంటే పి.ఒ.ఎల్.ఐ.సి.ఇ... ఎస్.టి.ఎ.టి.ఐ.డి.ఎన్ చూపిస్తా' అంది రమ్య.

అంతే మళ్ళీ ఇన్‌స్టిట్యూట్ ముఖం చూడనేలేదు చలపతి.

–పృథ్వీసాగర్.

## మార్పు

తనను తను ఒక్కసారి నిందించుకున్నాడు తను చేసింది ఎట్టి పరిస్థితులలోనూ సమంజసంగా లేదు. అప్పుడు తెలిసింది తను చేసిన తప్పేమిటో. ప్రేమ అనే ఆకర్షణలో పడి క్షీణించిపోతున్నానా? అతనిలో ప్రశ్న బయలుదేరింది. తన లెక్చరర్ నారాయణగారు విని వదిలి వేయటం కంటే ఆచరణలో చూపితే ఫలితం తప్పకుండా లభిస్తుంది. అంతే అంతులేని మనోబలంతో అంత కంటే ఎక్కువ ఆత్మవిశ్వాసంతో తన రూమ్‌లోకి చదవటానికి పోయాడు చైతన్య.

చైతన్య చాలా మంచి కుర్రాడు. బాగా చదువుతాడు. కాని అతనిలో మునుపటి ఉత్సాహం నశించింది. చదువులో చురుకుదనం లోపించింది. ఇది గమనించిన తన సివిక్స్ లెక్చరర్ అసలు విషయం తెలుసుకున్నాడు. చైతన్య అందరిలానే ప్రేమ అనే ఆకర్షణకు లోనైనాడని తెలుసుకుని చైతన్యలో మునుపటి ఉత్సాహం తెప్పించాలని, అతనిలో మార్పు తెప్పించాలని అతనిని ఒంటరిగా పిలిపించి ఇలా అన్నాడు.

'చైతన్య నువ్వు చాలా తప్పు చేస్తున్నావేమో, చూడు నువ్వు అమ్మాయిని ప్రేమించావంటున్నావు కాని కనీసం ఆమెతో ఒక్కసారైనా మాట్లాడావా? ఏదో ట్యూషన్‌లో ఆదీ రెండు సంవత్సరాలు నిన్ను చూస్తూ ఉన్నంత మాత్రాన నిన్ను ప్రేమిస్తున్నట్టు ఊహించుకోవటం చాలా తప్పు, అదీ కాక ఆమెను నువ్వు ప్రేమిస్తున్నావా (నన్ను – చైతన్య) లేదా? అని అడుగుతానన్నావట. ఇది చాలా తప్పురా. నేను ఎందుకు చెప్పుతున్నానో అర్థం చేసుకో. నువ్వు మంచి స్టూడెంటువి. ఈ విషయంలో ఆమె నిన్ను ప్రేమించలేదు అని చెబితే తట్టుకోగలవా. ఆ బాధను భరించగలవా? నువ్వు ప్రేమించినంత మాత్రాన ఆ అమ్మాయి నిన్ను ప్రేమించాలా? ఇది ఆమె వ్యక్తిగత విషయం. ఆమెకు నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు. మధ్యలో ఇతరుల బలవంతం మంచిదికాదు.

ఆమె నిన్ను ప్రేమిస్తుందనుకుంటూ చదువు. అదే నీకు కొండంత బలం. దేవుడు ఎవ్వరైనా కనిపించాడా. కాని నమ్మేవారు మా వెనుకే ఉన్నారు అని



ప్రయత్నిస్తే విజయం వారి వెంట తప్పక వుంటుంది. జీవితంలో ఏదో ఒకటి సాధించాలి. నీ విషయంలో అది స్టేట్ ర్యాంక్ కావచ్చు లేదా డిస్ట్రిక్ట్ ర్యాంక్ కావచ్చు. అప్పుడు కనుక ఆమెతో పరిచయం చేసుకుంటే ఆమె కూడా సంతోషిస్తుంది. ఒక బ్రిలియంట్ స్టూడెంట్ స్నేహితుడని చెప్పకొమటకు ఆమెకే గర్వంగా ఉంటుంది. ఆ క్షణం అతనిలోని ఆకర్షణ అనే చీకటి వెలుగులాంటి తన గురువు మాటలకు పారిపోయింది. ఇప్పుడు తన ఆశయం ర్యాంక్ సాధించటం. దృఢ సంకల్పంతో తన అడుగు ముందుకు వేశాడు. ఆ దృఢ సంకల్పమే తన ఆశయానికి పునాది.

–యమున సిద్దూ